# దాగిన కన్నీరు



**ఆ రోజున** నా పేరున పోస్టు రావడంవల్ల చాలా ఆశ్చర్యం వేసింది. అప్పటికి నాకు వివాహమై మూడు మాసాలు కూడా నిండలేదు. ఆ నాటివరకు ప్రత్యేకంగా నా పేరున ఉత్తరాలు వచ్చింది లేదు. మా నాన్నగారు కూడా మావారి పేరుతోనే ఉత్తరాలు వ్రాసేవారు. అడ్రసును ఓ క్షణం పరీక్షగా చూశాను. నా పేరే. అందుకు సందేహం లేదు. కవరు కొద్దిగా బరువుగానే ఉంది. అంతక్రితమే మావారు డిస్పెన్సరీకి వెళ్ళారు. ఆత్రంగా కవరు చింపి చదువుకున్నాను.

"[illegible]మైన వసుంధరాదేవికి, బాల్య స్నేహితురాలు [illegible]లక్ష్మి వ్రాయునది. ఈ అభాగ్యురాలిని మరిచిపోలేవన్న నమ్మకతో ఈ ఉత్తరం వ్రాస్తున్నాను.

వసూ! ఒకనాడు నన్ను గూర్చి ఎన్నో నీతులు బోధించావు. కాని, నిన్ను చులకనచేసి నీ హృదయాన్ని గాయపరిచి నిన్ను అవమానించాను. అది అంతా మరిచి నన్ను క్షమించి నా ఈ ఘోర జీవితాన్ని గూర్చి క్షుణ్ణంగా చదవగలవని ఆశిస్తున్నాను.

నీవు నెల్లూరు వదిలి వెళ్లిన తరవాత కొన్ని సంవత్సరాలు ఏ ఒడిదుడుకులు లేకుండా ఎంతో హాయిగా గడిచిపోయింది నా జీవితం. పాల పొంగులాంటి యౌవ్వనంతో పరవళ్లు తొక్కుతున్న నా కాళ్లకు సంకెళ్లు వేయదలిచారు అమ్మనాన్నలు. తగిన సంబంధాన్ని వెదకడానికి ప్రయత్నించారు. నా అందచందాల్ని చూచి ఎంతమంది యువకులో కట్నం లేకుండానే వివాహానికి అంగీకరించారు. కాని, అదివరకే నా మనస్సు అంకితమైపోయింది. ఒకర్ని విడిచి ఒకరు బ్రతకలేనంత ఇదిగా ప్రేమించుకొన్నాం! నా జీవితాన్నిగూర్చి ఎన్నో కలలు కన్నాను. నా అదృష్టాన్ని తలుచుకొని ఎంతగానో ఉప్పొంగిపోయాను. నా అభిప్రాయం ప్రకారమే జరిపించాలని తల్లిదండ్రులు ఎంతో శ్రమపడ్డారు. వారెన్ని బాధలుపడి సంబంధాలు తీసుకు వచ్చారో, నేనంత సులభంగా వాటిని కొట్టి పారేస్తూ వచ్చాను. ఏ సంబంధానికి నేను సమ్మతించినదాన్ని కాను. నా నిశ్చయాన్ని చెప్పడానికి ఎన్నిమార్లో ప్రయత్నించాను. కాని, ధైర్యం చాలకపోయింది.

'నేను బ్రతికి ఉండగా అమ్మాయి పెళ్లి కంట

చూసే భాగ్యం లేదు' అంటూ ఒక రోజు అమ్మ కంట తడి పెట్టుకుంది.

'నన్నేం చెయ్యమన్నావే! ఒక్కగానొక్క కూతురు [illegible] ముచ్చట్లు తీర్చడమే విధిగా నిర్ణయించుకొని నేను పడుతున్న ఇక్కట్లు, ఆ సర్వే [illegible] సంబంధాల్ని తీసుకురావడం, తీరా వారు గడపలో కాలు పెడుతూండ గానే "ఆ అమ్మాయికి నచ్చలేదటండీ" అంటూ నీవు దీర్ఘం తియ్యడమూను. ఇలాగైతే అమ్మాయి పెళ్లి ఈ జన్మలో కాదుగదా వచ్చే జన్మలో కూడా చెయ్య లేం' అని అన్నారు నాన్న గారు కోపంగా.

హాలులో మాట్లాడుకుంటున్న వారి మాటలు నా గది వరకు వినిపించాయి.

ఆ రోజు రాత్రి అమ్మ నా గదికి వచ్చి 'చూడమ్మా, నీ వివాహ విషయమై, మేమెంత కుమిలిపోతున్నామో నీ కర్థంకాదు. ఈడువచ్చిన బిడ్డను అన్నేసి రోజులు ఇంట్లో ఉంచుకోవడం వల్ల కుటుంబ గౌరవానికి, కని పెంచిన తల్లిదండ్రుల మర్యాదలకు లోటు కలుగుతుం దమ్మా! మన కెంతగా సిరి సంపదలున్నా నలుగురిలో నవ్వులపాలవుతాం. మనతో వియ్యమందడానికి ఎన్నో సంబంధాలు వస్తున్నా వాటి నన్నిటిని కాదు కూడ దంటున్నావాయె! ఇంతకూ నీ అభిప్రాయమేమిటో చెప్పందే మాకెలా తెలుస్తుందమ్మా!' అంటూ ఆప్యాయతతో నా తల నిమురుతూ అడిగింది.

నేను సోఫాకి చేరిలో రాస్తూ మౌనంగా కూర్చుండి పోయాను. ఎలాగ చెప్పడం? మనస్సులోని మాటలు పెదవుల మీదికి రాలేకపోయాయి. చెప్పడానికి నేనేదో సంశయపడుతున్నానని, 'సందేహించకమ్మా! నీ కోరిక ఏమిటో చెప్పు! చెప్పమ్మా! నా తల్లివికదూ!' అంటూ నా ముఖాన్ని పైకెత్తి కంటి కడ్డుపడుతున్న నా కురులను పైకి తోస్తూ మృదువుగా పలికింది.

వేగిర పడుతున్న హృదయాన్ని, సిగ్గుతో కుంచిం చుకు పోతున్న మనస్సును కుదుట పరుచుకొని, అమ్మ భుజంపై వాలి, ఆమె ముఖాన్ని చూడడానికి సిగ్గు పడుతూ నా ఆశయాన్ని మెల్లిగా చెప్పాను.

'పిచ్చితల్లీ! ఇందుకేనా ఇన్నిరోజు లిలా నాటకం ఆడావు! ఈనాటికైనా కాస్త మనశ్శాంతి కలిగించావు! ఇంతకు ఆ అబ్బాయి మంచి చెడ్డలు తెలుసుకొన్నావా?' అంది ప్రేమగా నా వీపు నిమురుతూ.

నా మాటలకు ఆవేశంతో అమ్మ ఏం చేస్తుందో అన్న భయం తొలగిపోయింది. నా ఆనందానికి అవధులు లేకపోయాయి. 'రేపు మన ఇంటికి పిలుచుకు వస్తాను' అంటూ చివాలున లేచి సిగ్గుతో నా ముఖాన్ని చేతులతో మరుగు పరుచుకొన్నాను.

అమ్మ నవ్వుకొంటూ వెళ్లిపోయింది.

మరుచటి రోజు చక్కగా ముస్తాబయి వారిని కలుసు కొన్నాను. మేము మామూలుగా ఓ పార్కులో మాట్లా డుకొనే వాళ్లము. నా వివాహవిషయమై నాన్న పడు తున్న ఇక్కట్లు, నేను వచ్చినవారిని ఏదో వంకపెట్టి తిప్పిపంపడం మొదలయిన జరిగిన సంఘటనల్ని ఎప్పటి కప్పుడు చెప్పుకొని కడుపుబ్బ నవ్వేవాళ్లం. ఆ రోజు మాత్రం అది ఎందుకో చెప్పలేను, వారిని చూడగానే ఎనలేని సిగ్గు నన్నావరించింది.

'ఏమిటి అమ్మాయిగారు ఈ వేళ హఠాత్తుగా

ఒకరి నొకరు ఎందుకు అభిమానించు కొంటారో, ఎందుచేత ద్వేషిస్తారో తెలియదు. ఒకటి నిశ్చయంగా చెప్ప వచ్చు. అభిమానించినవారిని మాత్రమే ఎప్పుడైనా ద్వేషించడం జరుగుతుంది. మరల వారినే సహాయం కోరవలసిన పరిస్థితి ఏర్పడడం దుస్సహంగా ఉంటుంది.

---

పెళ్లికూతురైపోయారు!' అంటూ వారు నన్ను దగ్గరికి చేర్చుకొని నవ్వుతూ అడిగారు.

వారితో ఎంతో చనువుగా మాట్లాడేదాన్ని కాని, ఆ సమయంలో ఏం చెప్పాలో, ఎలా చెప్పాలో తోచక తికమక పడ్డాను. ఏదో చెప్పరాని ఆవేదం. గుండె బరువెక్కినట్లయింది. గడ్డపరకు కొరుకుతూ మెల్లగా చెప్పాను. నా మాటలు వింటూనే పట్టరాని సంతో షంతో నన్ను గట్టిగా కౌగిలించుకుంటారనుకున్నాను. కాని, షాక్‌తిన్నవారిలా నన్ను విడిచి చివాలున లేచి 'నిజం!' అన్నారు సందేహాస్పదంగా ఎక్కడో చూస్తూ.

'అంతేకాదు. మిమ్మల్ని సగౌరవంగా పిలుచుకు రమ్మని చెప్పారు' అన్నాను నాలో రేగిన కల్లోలాన్ని అణుచుకుంటూ.

'అర్జంటుగా ఊరెళ్లాలి' అన్నారు ముక్తసరిగా.

'అయితే మా ఇంటికి రావడానికి మీకు ఇష్టం లేదన్నమాట!' అన్నాను పైకి లేస్తూ.

'ఆ మాట ఎవరన్నారు? నాకు తల్లి, తండ్రి ఉన్నారు. వారి అభిప్రాయం కూడా కావాలి. అందు కోసమే వెళుతున్నాను.'

వారి మాటల్లో నా కేదో అనుమానం గోచరించింది. 'నన్ను అన్యాయం చెయ్యకండి. మిమ్మల్నే నమ్ముకొని నా సర్వం అర్పించాను.'

కళ్లనిండా నీళ్లు సుడులు తిరిగాయి. ఆ పైన మాటలు పెగిలి రాలేకపోయాయి. నా మాటలు పూర్తి కాక మునుపే అక్కడినుంచి వెళ్లిపోతూంటే అలాగే చూస్తూ నిలుచుండిపోయాను.

'ఆయన అర్జంటుగా ఊరెళ్లారు' అని అమ్మతో అబద్ధం ఆడాను. తిరిగి వారు కనపడతారన్న నమ్మకం లేకపోయింది. నా ఊహే నిజమైంది. రోజులు, వారాలు దాటిపోయాయి. నేను ఇల్లు విడిచి వెళ్లేదాన్ని కాను. గదిలో కూర్చుని ఏదో ఆలోచిస్తూ ఉండి పోయేదాన్ని. అమ్మ నావాలకం చూచి 'ఏమిటే, జయా, నీ ధోరణి! విషయమేమిటో చెప్పవూ? అస్తమానం అలా దిగాలుపడి కూర్చుంటే మా కెలా తెలుస్తుందే?' అంటూ ఎన్నోసార్లు ఒత్తిడిచేసింది.

నాకోసం, నాతో నాటకమాడి, నా జీవితాన్ని సర్వ నాశనంచేసి, నా భవిష్యత్తులో నిప్పులుపోసి వెళ్లారని అమ్మతో ఎలా చెప్పను? ఇక నాకు దారి చూపవలసింది ఆ భగవంతుడే అని గుండె రాయి చేసుకొన్నాను.

---

## ఆర్కాట్ సుబ్రహ్మణ్యం

---

నాన్న తగిన వరుణ్ణి వెతుకుతూనే ఉన్నారు. అమ్మ నన్ను గురించి లోలోపల ఎంత వేదన పడుతూందో చెప్పలేను.

ఒక రోజున నేను చేసుకొన్న పాపానికి ఫలితం బయటపడింది. భయంతో నా శరీరం కంపించి పోయింది. ఇప్పుడు నా గతేం కావాలి? ఏదో తెలియని అవ్యక్తానందంతో ఒళ్లు మరిచి క్షణసుఖానికి నా జీవి తాన్ని నాశనం చేసుకున్నాను. [illegible] ఘోరం అమ్మకు, నాన్నకు తెలిస్తే నన్ను నిలువునా పాతేస్తారు! ఇరవై నాలుగు గంటలూ గదిలో కూర్చుని కన్నీరు పెట్టడం తప్ప మరేమి చెయ్యలేక పోయాను.

రోజు రోజుకు నాలో పెరుగుతున్న ఆయన ప్రతి రూపాన్ని దాచడానికి ప్రయత్నించాను. కాని సత్యాన్ని దాచడం అంత తేలిక కాదు. పైగా అలాంటి పరిస్థితు లను నాటి స్త్రీ చాలా సులభంగా గుర్తుపట్టగలదు. నా తెలివి తక్కువతనాన్ని అమ్మ గుర్తించింది.

'జయా' అంటూ గట్టిగా అరిచింది. ఆ పిలుపులో మాతృత్వం లేదు. ఆమె చూపుల్లో జాలి లేదు. ఆమె రూపాన్ని చూడలేకపోయాను.

'అమ్మా' అంటూ ఏడుస్తూ ఆమె కాళ్లను చుట్టివేశాను.

'శివ శివా!' అంటూ చెవులు మూసుకుంది. దైవానుకూల్యం వల్ల ఆ సమయంలో నాన్న ఊళ్లో లేరు.

'ఎంత పని చేశావే పాపిష్ఠిదానా! ఈ ఘోరంకన్నా ఎందులో నన్నా పడి చావలేకపోయావూ?' అంది కోపంతో పళ్లు కొరుకుతూ అమ్మ.

'అమ్మా! అమ్మా!' అంటూ ఆమె పాదాల మీద నా తలను మోదుకున్నాను. అమ్మ స్థాణువులా నిల్చుండి పోయింది. చలనంలేని ఆమె కళ్లనుండి వేడి కన్నీరు బొట్లు బొట్లుగా రాలి నా శిరస్సుపై పడింది.

'అమ్మా, క్షమించావని చెప్పమ్మా! చాలు. ఇక ఈ జన్మలో నా ముఖాన్ని నీకు చూపించను' అన్నాను ఆమె కాళ్లు వదలకుండా. నా కన్నీళ్లతో అపవిత్రమూర్తి పాదాలను కూడా అపవిత్రం చేశాను. నా రోదనకు అమ్మ హృదయం ద్రవించిపోయింది. భగవంతుడు కూడా క్షమించరాని నేరాన్నయినా కన్నతల్లి అతి తేలికగా క్షమించగలదు. మాతృమూర్తి హృదయం అలాంటిది.

నన్ను అమాంతంగా పైకి లేవదీసి 'జయా!' అంటూ గట్టిగా కౌగలించుకుంది.

ఆ తరవాత అమ్మకు అన్ని విషయాలు చెప్పే శాను.

'ఇంతకీ అతని ఎడ్రసుకూడా తెలుసుకోలే దన్నమాట' అంది బాధగా. నేను లేదన్నట్లు తల ఆడించాను.

ఆ రోజు మీ బాబాయి వచ్చారు. నన్ను చూడగానే గతుక్కుమన్నారు.

'ఇదేమిటి జయా! మరి కరెంటు తీగలా తయా రయ్యావు!' అన్నారు ఆశ్చర్యంగా.

'ఎప్పుడన్నయ్యా రావడం? అందరూ బాగున్నారా? ఇన్ని సంవత్సరాలకు మేం జ్ఞాపకం వచ్చామన్నమాట!' అంటూ కుశల ప్రశ్నలు వేసింది అమ్మ.

'ఆ ఏడుకొండలవాని దయవల్ల క్షేమాలకేం లోటు లేదమ్మా! ఇంకా అమ్మాయికి పెళ్లి పేరంటం తల

అంతకంత కెక్కువవుంది గృహిణులు
ఆనందంగా వంటచేసుకునేందుకు
కాల్ గాస్ వాడుతున్నారు





కాల్‌గాస్‌ను వంటింట్లో పెట్టుకు వంటపని
ఎంత ఆనందంగా ఉండగలదో తెలుసుకోనండి.
కాల్‌గాస్ ఉపయోగించడం తేలిక...క్షణంలో
వెలుగుతుంది...తక్షణమే వేడినిచ్చి మీ
వంట కాలాన్ని గంటలకొద్దీ తగ్గిస్తుంది...ఇది
పొడిమి అయినదికూడా...కాల్‌గాస్ శుభ్రమైనది...మసి ఉండదు...పొగరాదు...ఉదుకున్నప్పు
తోముకోటం ఉండదు.

కాల్‌గాస్ భద్రమైనది

కాల్‌గాస్ మీకు భద్రమైన ఉక్కు సిలెండర్లలో
ప్రత్యేకమైన కాపుదల టోపీలతో చేరుతుంది.
ఇవి లీకేజీని, తప్పువాడకాన్ని లేకుండా చేస్తాయి.

A CALTEX PRODUCT

సోల్ డిస్ట్రిబ్యూటర్ : ఈస్ట్ కోస్ట్ గాస్ కంపెనీ
48/9/5, కో—ఆపరేటివ్ కాలనీ, ద్వారకానగర్, విశాఖపట్నం—4. ఫోన్ : 3516.
కుమెరా ఎనెక్స్, మౌంట్‌రోడ్డు, మద్రాసు—2. ఫోన్ : 83428.
ఏజెంట్లు ఉన్నచోట్లు : విశాఖపట్నం • మద్రాసు • విజయవాడ • కాకినాడ • ఏలూరు
గుంటూరు • కటక్ • రాజమండ్రి • నెల్లూరు • గూడూరు (నెల్లూరు జిల్లా) • తిరుపతి
బరంపురం • పాలకొల్లు • విజయనగరం • మచిలీపట్నం • కొట్వాడ • సేలం • పుదుచ్చేరి
ఒంగోలు • దుర్గ్ • వరంగల్ • కాంచీపురం • భువనేశ్వర్.

# దాగిన కన్నీరు

పెట్టనట్లుగా ఉంది.' నన్ను నఖశిఖపర్యంతం పరిశీలనగా చూస్తూ అన్నారు.

'ఎక్కడన్నయ్యా! కష్టంమీద కష్టాలు వచ్చి పడుతున్నాయి. దీనికీమధ్యన చాలా ప్రమాదమైన జబ్బు చేసింది. పెళ్లి ప్రయత్నం మీదే మీ బావగారు ఊరెళ్లారు' అంది చెప్పరాని బాధ దిగమింగుతూ అమ్మ.

'వసూ బావుందా?' అని అడగ దలిచాను. అంతలో అమ్మే నీ విషయం ప్రస్తావించింది.

'వసూకి వివాహమైందా, అన్నయ్యా?'

'అయిందమ్మా! మొన్ననే మూడో మాసంలో జరగవలసిన లాంఛనాలన్నీ సాంప్రదాయికంగానే జరిపించి ఉస్సూరుమంటూ గాలి పీల్చుకో గలిగాను. గొప్పవారితో వియ్యమందడం గొంతుమీద కత్తే అనుకో, అమ్మాయ్! మా అన్నయ్య విషయం నీ కెరుకేగా! మన తాహతుకు సరితూగేలా సంబంధాన్ని కూర్చుకోవాలిగాని, పెద్దవాళ్లతో పొత్తు మనకెందుకురా అన్నారు. కాని, ఆ బాధ్యతల్ని అందుకయ్యే ఖర్చుల్ని కూడా నేనే మోశాను' అన్నారు నిట్టూరుస్తూ.

'ఇంతకీ అబ్బాయి ఏం ఉద్యోగం చేస్తున్నాడన్నయ్యా?'

'డాక్టరమ్మా! ఇప్పుడు ప్రాక్టీస్ మద్రాసులో చేస్తున్నాడు' అన్నారు ఎంతో సంతోషంగా.

'మొత్తానికి మన వసుంధర అదృష్టవంతురాలే! అయినా మాకూ ఓ పత్రిక పంపలేకపోయావా, అన్నయ్యా!' అంది అమ్మ నిష్ఠూరంగా.

'ఆడపిల్లలు కలవారి కష్టాలు చెప్పుకుంటే ఎంతయినా ఉందమ్మా! మూడుముళ్లు పడేదాకా ఆ భగవంతుణ్ణి ధ్యానం చేసుకోవడంతోనే సరిపోయింది. ఎన్ని గొడవలు! అబ్బాయికి ఈ ఊళ్లోనే మేనరికం ఉందట! వారు ఎన్నోవిధాలుగా ప్రయత్నించారు. అబ్బాయి తల్లి అన్నగారి పక్షాన చేరింది. తండ్రేమో మా వైపు చేరాడు. వారిద్దరి మధ్యన వరుడు సహోదారి అయ్యేలా తోచాడు. అందరిని ఓ తాటిమీద నడిపించే వరకి బొందిలో ప్రాణం పోయిందే అనుకో! ఆ గందరగోళంలో పడి కావలిసినవారి కందరికి శుభలేఖలు పంపలేకపోయాం. అంతేకాని మరోవిధంగా అనుకోకమ్మా!'

'పోనీలే, అన్నయ్యా! అలాంటి కార్యాలలో పొరబాట్లు జరగడం సహజం' అంది అమ్మ.

'వస్తానమ్మా! నేను వచ్చి వెళ్లానని బావగారికి చెప్పు!' అంటూ మా బాబాయి లేచారు.

భోజనంచేసి వెళ్లమని అమ్మ బ్రతిమలాడింది. కాని, 'అర్జెంటు పనిపై వచ్చాను. మీలంటే తరవాత వస్తాను' అంటూ నావైపు చూచి నవ్వుతూ, 'నా మీద కోపంతో, నీ పెళ్లికి పత్రిక పంపడం మరిచిపోయేవు, జయా!' అన్నారు.

నేను లేనినవ్వు బలవంతంమీద నవ్వగలిగాను. 'చూడండి, మామయ్యా! మీరు మద్రాసు వెళ్లినప్పుడు వసూని నేను అడిగినట్లు చెప్పండి' అన్నాను.

'స్నేహితురాళ్ల మధ్య మాటలేవయినా ఉంటే దాచుకోకుండా వ్రాసుకోండి! మధ్య నేనెందుకు?'

అంటూ కాగితం తీసుకుని అడ్రసు వ్రాసి ఇచ్చి వెళ్లి పోయారు.

ఆ రోజు రాత్రి అమ్మ నన్ను ఆప్యాయంగా పిలిచి దగ్గర కూర్చోబెట్టుకుంది. 'నిన్ను చూస్తూంటే నా కడుపు తరుక్కుపోతూంది. ఆ దేవుడు నన్ను లేకుండా చేసినా బావుండేది. జరగకూడనిది జరిగిపోయింది. దానిని మాపుకోవడానికి ప్రయత్నం చెయ్యాలిగా' అంది చిన్నగా.

అర్థంకాక అమ్మ ముఖంలోకి చూస్తూ 'ఏం చెయ్యమన్నావమ్మా?' అన్నాను.

అమ్మ కళ్లనిండా నీళ్లు తిరిగాయి. 'చెప్తానమ్మా! ఇక నా జీవితంలో మిగిలిందల్లా నీ కోరిక తీర్చడమే' అన్నాను. నా చెంపలమీదుగా చారగా జారుతున్న కన్నీటిని పైకొంగుతో తుడిచింది అమ్మ.

ఓ క్షణం నిశ్శబ్దం. 'చూడమ్మా, మీ నాన్నగారు రావడానికి ఓ వారం రోజులైనా పడుతుంది. వారికి ఎలాగైనా నచ్చచెప్పుకుంటాను. నీవు వెంటనే వనజాకి ఉత్తరం వ్రాయి. వనజా భర్త డాక్టరటగా' అంది. ఆ పైన మాట్లాడలేకపోయింది. ఆమె ఏడుపు చూసి నేనుకూడా వెక్కివెక్కి ఏడ్చాను.

అమ్మ కళ్లు తుడుచుకుంటూ 'నీవు వస్తానని వెంటనే ఉత్తరం వ్రాసెయ్యి' అంది.

'అక్కడి కెందుకమ్మా?' అన్నాను.

'అక్కడికి కాకపోతే ఇంకెక్కడి కెళతావమ్మా? నా బాధ ఎలా చెప్పాలో తెలీడంలేదు. ఛీ! ఛీ! పాడుజన్మ! స్త్రీ చెప్పవలసిన మాటకాదు! పైగా తల్లి కుమార్తెకు ఇంత నీచంగా బోధించవలసి వస్తుందని ఏ దౌర్భాగ్యురాలు కూడా అనుకోదు' అంటూ చేతితో తల కొట్టుకుంది.

అమ్మ చెయ్యి పట్టుకొని 'అసలు సంగతేమిటో చెప్పమ్మా! నీవేం చెయ్యమన్నా చెయ్యడానికి సిద్ధంగా ఉన్నాను' అన్నాను.

'ఇప్పుడెలాగైనా మచ్చ మాన్పుకోవడానికి ప్రయత్నించాలి' అంది మెల్లిగా.

'అమ్మా!' అన్నాను భయంగా అమ్మ చేతిని వదిలిపెట్టి.

'అవునమ్మా. నీవు ఒకరికి అమ్మవు కాక మునుపే అది జరిగిపోవాలి. రోజులు గడిచిన తరవాత ప్రయోజనం లేదు.'

'వద్దమ్మా! అంత ఘోరం చేసుకోలేను. నీచేత్తోనే అంత విషం ఇచ్చెయ్. హాయిగా కన్ను మూస్తాను' అంటూ ఆమె భుజంపైవాలి భోరుమంటూ ఏడ్చాను.

'ఇప్పుడు ఏడ్చి ఏం లాభం? అంతా అయిపోయింది. ఇంతకాలం మన కుటుంబానికి అండదండలుగా ఉన్న మాన మర్యాదలు మంట కలిశాయి. నా కలలన్నీ కన్నీళ్లుగా మారిపోయాయి. ఒక్క కూతురు గదా అని పూలలో పెట్టి పోషించాను. కాని నేనుంచిన పుష్పాల్లో విషకీటకాలు దాగి ఉన్నాయన్న రహస్యాన్ని తెలుసుకోలేక పోయాను. నీ వెక్కడికి వెళ్ల నక్కర్లేదమ్మా! నేనే వెళతాను. అందరిని వదిలి శాశ్వతంగా వెళ్లిపోతాను' అంటూ పిచ్చి పిచ్చిగా మాట్లాడింది అమ్మ.

'వద్దమ్మా! నీ ఇష్టప్రకారమే చేస్తానమ్మా. తప్పకుండా మద్రాసు వెళతానమ్మా!... వనజాకి ఉత్తరం వ్రాస్తాను' అంటూ ఆమెను తిరిగి ఈ లోకంలోకి తీసుకు వచ్చాను.

ఇది, వనజా, నా హీన చరిత్ర! స్త్రీ జాతికే కళంకం ఆపాదించిన నాకు నిష్కృతి లేదు. చేజేతులా చేసుకొన్న పాపం అనుభవించవలసిందే! అంతేకాని, నాలో పెరుగుతున్న ఏ పాపం ఎరుగని మరొక ప్రాణిని బలిచెయ్యదలచి, నీ చెంతకు రావటం లేదు. అమ్మ మాటను కాదనలేక, ఆమె ప్రస్తుత మనశ్శాంతికోసం నీ వద్దకు రావడానికి సమ్మతించాను. అయిదవ తారీఖున ఎక్స్‌ప్రెస్‌కు మద్రాసు వస్తున్నాను. ఈ అభాగ్యురాలికోసం స్టేషనుదగ్గిరకి వస్తావు కదూ!

ఇట్లు
జయలక్ష్మి."

ఉత్తరం చదవడం పూర్తి అయింది. బరువెక్కిన హృదయం కన్నీరు కార్చేలా చేసింది. వ్యథకు గురి అయిన మనస్సు, గత స్మృతులను వెతుక్కుంటూ పరుగుతీసింది.

• • •

నా చిన్ననాటి జీవితం నెల్లూరులో గడిచిపోయింది. మా నాన్న నెల్లూరు బోర్డు హైస్కూలు హెడ్‌మాస్టరుగా పనిచేసేవారు. మే మున్న ఇంటి పక్క ఇంటిలో జయలక్ష్మి వాళ్లు ఉండేవారు. రిటైర్డు మాజిస్ట్రేట్ ముకుందరామయ్యగారి ముద్దులపట్టి జయలక్ష్మి. పక్క పక్క ఇంటివారం కనక మా రెండు కుటుంబాల పరిచయం బంధువుల కన్నా మిన్నగా ఉండిపోయింది. జయ నాకన్నా అందంగానే ఉంటుంది. దాని అందంలో ఆకర్షణ ఉంది. దిష్టి తగులుతుందని వాళ్లమ్మ రోజూ దిష్టి తీసేది. అది లండన్ దొరసానిలా అలంకరించుకునేది.

"ఏమే, జయా! కర్మచాలక భారతదేశంలో పుట్టావే!" అనేదాన్ని నవ్వుతూ. నా మాటలకు జయకు కోపం వస్తుందని తెలియక కాదు. తెలిసే హేళన చేసేదాన్ని.

"చాల్లే! గుర్రం గుగ్గిళ్లు తింటే గాడిదకు కడుపుబ్బిందట!" అనేది మూతి తిప్పుకుంటూ.

"అయితే, నేను గాడిద నన్నమాట!" అనేదాన్ని కోపంగా.

"అలాగని నే ననలేదులేవే! ఏదో లోకం సామెత!" అంటూ నా చెంపమీద వేలితో మీటి కిలకిలా నవ్వేది.

జయ ఆటపాటలకు దాని తల్లిదండ్రులు కూడా తాళం వేసే వారు. నోటిలోమాట నోటిలో ఉండగానే దాని కోరికలు తీరిపోయేవి. అనుభవించడానికి బోలెడు ఆస్తి ఉంది. అది ఆర్డరు వెయ్యడమే ఆలస్యం! అలాంటి పెంపకంలో పెరిగింది జయ.

మా పరిస్థితులు అలాంటివి కావు. మా నాన్నగారి సంపాదనతో పదిమంది జీవించవలసిన కుటుంబం. వచ్చే జీతంతోనే అన్నీ సర్దుకుపోవాలి మా బాబాయిగారు మా సొంత ఊరునుండి ధాన్యం పంపేవారు. పిన్నమ్మ పోయినప్పటినుండి బాబాయి ఏకాకిగా నిలిచి పోయారు. తిరిగి వివాహం చేసుకోమని నాన్న ఎంతగానో చెప్పిచూశారు. "ఒంటరి జీవితంలోనే ఆనందం ఉందిరా, అన్నయ్యా!" అనేవారు బాబాయి నవ్వుతూ.

జయ కున్నంత స్వేచ్ఛ నాకుఉండేది కాదు. ఎక్కడికెళ్లినా నన్ను అమ్మమ్మే తీసుకువెళ్లేది. ఆమె బాల్యజీవితాన్ని గూర్చి, ఎంత కట్టుదిట్టంగా పెరిగిందో అంతా నాకు అప్పచెప్పేది. ఆదీ చాలక ఆడది ఎంత అణకువతో పెరగవలసిందీ నాకు బోధించేది. అప్పుడప్పుడు భారత దేశ నారీమణుల జీవితగాథల్ని వినిపించేది. అలాంటి వాతావరణంలో పెరిగినదాన్ని నేను.

జయతో కలిసి స్కూలుకు వెళ్లడం నా కేదో బిడియంగా తోచేది. అది హంసలా నడుస్తుంది. దానికి తోడు అసమానమైన వేషం. మేము వెళుతూంటే వీథిలోని కుర్రకారువాళ్లు పళ్లు ఇకిలించి ఏదో చిన్నగా గొణిగి గట్టిగా నవ్వేవారు. 'ఏం కర్మరా, బాబూ?' అనుకొనేదాన్ని మనస్సులో. ఒక వేళ దానితో వెళ్లడానికి వెనకాడినా వెంటనే వాళ్లమ్మతో ఫిర్యాదు చేసేది.

"ఏమే, వనజా! అమ్మాయితో రానన్నావట!" అంటూ అప్పుడే ఆడిగారి మందలింపు. "లేదత్తయ్యా! నేను నోట్సు వ్రాసుకోవాలి, ఆలస్యం అవుతుంది" అనేదాన్ని ఏదో పుస్తకాన్ని తెరిచి వ్రాయడానికి ఉపక్రమించినట్లు నటనచేస్తూ. ఆమె మనస్సును నొప్పించలేక అలా అబద్ధం ఆడేదాన్ని.

జయను చాలాసార్లు దాని పద్ధతులను గూర్చి మందలించేదాన్ని. కాని, అది నా మాటంటే చిర్రు మంటుంది. నే నెంత కసోద్రేకంతో మాట్లాడినా అది అంత తేలికగా నవ్వేస్తుంది. "పోవే ఎప్పుడూ జేజమ్మలా ఉపదేశాలూ నీవూనూ" అనేది.

ఒకరోజు క్లాసులో గొడవ జరిగింది. దానితో మా ఇరువురి స్నేహలత తెగిపోయింది. హిందీ క్లాసు జరుగుతూంది. నేను పాఠంలో లీనమైపోయాను. ఉన్నట్లుండి నా వీపుమీద ఏదో పడినట్లయింది. తిరిగి చూశాను. వెంటనే వెనక బెంచిలో ఉన్న ప్రకాష్ గభాల్న తల వంచుకున్నాడు. బెంచీ కింద చూశాను. కాగితం చిన్న ఉండలా చుట్టి ఉంది. నా మీదికి ఎందుకు విసిరాడో నా కర్థం కాలేదు. ఆ అబ్బాయి సంగతి నాకు బాగా తెలుసు. ఆడపిల్లలంటే చాలా అలుసుగా చూస్తాడు. అప్పటి హెడ్‌మాస్టర్‌గారు (మా నాన్న) రెండు మార్లు వార్నింగ్ ఇచ్చారు. అలాంటి పోకిరీతో జయ అప్పుడప్పుడు మాట్లాడుతూంటుంది. టీచర్‌కు రిపోర్టు చేద్దామని లేవబోయాను. అంతలోనే గంటకొట్టారు. హిందీ మాస్టారు వెళ్లిపోయారు.

నేను పడుతున్న తికమకలు చూసి నా పక్కనే ఉన్న జయ, "ఏమిటే! అలా తిరిగి తిరిగి చూస్తున్నావు!" అంది. నేనెంతో చిన్నబుచ్చుకుని బాధగా దాని చెవిలో చిన్నగా చెప్పాను.

నా మాటకు అది నోటికి చెయ్యి అడ్డం పెట్టుకుని సన్నగా నవ్వింది. నాకు వచ్చిన కోపానికి చెంపకు ఒకటి ఇద్దామనుకొన్నాను. లాస్ట్ పీరియడ్ డ్రాయింగ్ మాస్టారు స్కూలుకు రాలేదని పిల్లలంతా గొణగొణమంటూ మాట్లాడుకోసాగారు. క్లాసంతా ఒకటే గోలగా ఉంది. నేను తిరిగి చూశాను. ప్రకాష్ లేడు. హెడ్‌మాస్టర్‌గారికి రిపోర్టు చేద్దామని లేచి వెళ్లాను.

> ఒకొక్కటిగా రాలిపడే నీటి బొట్లు రాళ్ళను అరగదీస్తాయి.
>
> —బ్రాకేషియస్

అనన్య సామాన్య
ప్రచారరంగం
తెలుగు వారపత్రిక
ఆంధ్రప్రభ
సచిత్ర వారపత్రిక



తెల్ల వెంట్రుకలుండవు

హెయిర్ డై తోకాదు. సెంటు చేర్చబడిన మా ఆయుర్వేద తలనూనె తెల్లజుట్టును నిగనిగలాడే నల్లజుట్టుగ చేస్తుంది. ఇది మెదడుకు, కళ్లకు టానిక్కు. ఒకసారి వాడి చూడండి. మీరు పూర్తిగ సంతృప్తి పొందుతారు. వెల రు. 10—పూర్తి కోర్సు రు. 25—

SANJIWANI AUSHADHALAYA,
No 41, P.O. Warisaliganj (Gaya).





CBP G 7 TEL


# దాగిన కన్నీరు

"సారీ, వసుంధరా! పొరపాటైంది" అంటూ వెనకనే వచ్చాడు ప్రకాష్. నేను తక్కున ఆగిపోయాను.

"పొరపాటుకాదు, పొగరుమోతుతనం!" అన్నాను ఉరిమి చూస్తూ.

"క్షమించు, వసుంధరా! ఏదో తమాషాకు జయ మీదికి విసిరాను. అది నీ మీద పడింది" అన్నాడు భయంతో గుటకలు మింగుతూ.

"ఏడవలేకపోయావు!" అనేసి గిరుక్కున వెనుదిరిగి క్లాసుకు వచ్చేశాను. నన్ను చూడగానే, "ఏముయిందే?" అంటూ పలకరించింది జయ. నా కళ్లతోనే దానికి జవాబిచ్చాను. అంతలో "లాస్ట్ పీరియడ్ సెలవు" అన్నాడు బల్లగుద్దుతూ ఒక కుర్రాడు. నేను మౌనంగా లేచి ఇంటికి బయలుదేరాను. జయ నా వెనకాలే వస్తోంది.

"ఏమే, వసూ! మునిగిపోతున్నట్లు పరిగెడుతున్నావు?" అంటూ జోరుగా నడక సాగించింది నా భుజంపై చెయ్యి వేసింది. దాని చేతిని విసురుగా తోసేశాను.

"నేనేం చేశానే?" అన్నది.

"ఛా! నోర్మూయ్! సిగ్గులేకుండా ఇంకా మాట్లాడుతున్నావు!" అన్నాను కోపంగా.

"సిగ్గుపడవలసింది నీవు కాని, నేను కాదు" అంది, అది కూడా రెట్టించిన కోపంతో.

"జయా! నీ పిచ్చిపిచ్చి వేషాలు నా దగ్గర వేశావంటే బావుండదు. ఆ పోకిరీ వెధవ ఏం కూశాడో తెలుసా? 'జయమీదికి విసిరింది నీ మీద పడింది' అంటూ ఏడ్చాడు. లేకపోతే ఈ పాటికి వాడి గతి దేవుడెరుగు" అన్నాను జరిగిన అవమానాన్ని తలుచుకుంటూ.

"కాశీలో దొంగిలించడానికి ఇక్కడమండే నడుం వంచి వెళ్లాడట! వసూ, చేస్తున్నది పటువమువా, చాలా చక్కగా చేశావ్!" అంది హేళనగా నవ్వి.

ఆ మాటలకు నాకు కోపం హద్దుమీరింది. బజారన్న విషయం కూడా మరిచి చెయ్యిచాపి దాని చెంపమీద బలంగా కొట్టి గబగబా వెళ్లిపోయాను.

ఆ రోజు రాత్రి అంతా భయంగా గడిచింది. నా తొందరపాటుకు నా చేతిని నేలకు వేసి కొట్టుకున్నాను. ఎంత ప్రయత్నించినా నిద్ర పట్టింది కాదు. అనవసరంగా చెయ్యి చేసుకున్నాను. ఈ సంగతి పెద్దవాళ్ల వరకు వెళ్లిందంటే కొంప అంటుకున్నట్లే! ఏవేవో ఊహలతో తెల్లవారింది.

జరిగిన పొరపాటుకు క్షమాపణ చెప్పుకోవాలని పొద్దున్నే జయకోసం ఎదురుచూశాను. మా ఇంటి పెరట్లోకి వెళితే వాళ్ల పెరడు కనపడుతుంది. జయ నిద్ర లేవగానే పెరటివైపు వస్తుంది. నవ్వుతూ పలకరించాలి. ఆ తరవాత మన్నించమని ప్రాధేయపడాలి. చాలాసేపటివరకు నిరీక్షించాను. కాని, దాని జాడే లేదు. అత్తయ్య (జయ అమ్మను అత్తయ్య అంటూ పిలిచేదాన్ని) హడావిడిగా తిరుగుతూంది. ఇరుగు పొరుగు ఆడవాళ్లంతా వచ్చి పోతున్నారు.

"అమ్మా! అత్తయ్య ఇంటికి ఎవరెవరో వచ్చి వెళుతున్నారే! ఎందుకే?" అన్నాను భయాందోళనతో.

"వెళ్లి చూసిరావే!" అంటూ తోముకుంటూనే అంది అమ్మ. జయ ఇంటికి వెళ్లడానికి నా కాళ్లు ఆడ లేదు. ఏదో చెప్పరాని భయంతో గుండె దడతో అమ్మ దగ్గిరగా కూర్చుని "చెప్పవే!" అన్నాను ముద్దుగా.

"ఏముంది? మామూలే! ఆడపిల్లల్ని కన్న వారి అగచాట్లు వేరే చెప్పాలా!" అంటూ తన బాధేదో చెప్పుకుపోతూంది అమ్మ. అంతలో అమ్మమ్మ అందు కొంది. "జయ రజస్వల అయిందే! ఈ మాట చెప్ప డానికి ఏమేమో సోదిలా చెప్పుకుంటున్నావు!" అనిఅమ్మను కసిరింది.

హమ్మయ్య! బ్రతికామంటూ తృప్తిగా నిట్టూ ర్చాను. ఈ నాటికి జయ ఓ ఆడదయిం దన్నమాట! దొరసాని వేషానికి స్వస్తి చెబుతుంది. నా ఒక్క దెబ్బతో అన్నీ వదిలిపోయాయన్నమాట! ఇకపై సిగ్గు, బిడియం, అణకువ, మర్యాద అన్నీ వాటంతట అవే దాన్ని ఆవరించు కుంటాయి. ఎవరితోనైనా జంకు కొంకు లేకుండా వాగుతుంది. ఈ పైన ఆ నోటికి తాళం పడిపోతుంది!

'వెళ్లాలి! నన్ను చూడగానే సిగ్గుతో తల దించు కుంటుంది. అప్పుడే అమ్మాయిగారికి ఇంత సిగ్గా? అంటూ హేళన చెయ్యాలి. కోపంతో గుడ్లు ఉరుము తుంది. ఆగవే! నీ ఆటలన్నీ కట్టిపెట్టు! అనాలి. దానితో దానికి కోపం మితిమీరిపోతుంది. వెంటనే లేవబోయి గబుక్కున కూర్చుంటుంది. వెంటనే దాని ఒళ్లు మండేలా నవ్వాలి.'

ఈ ఆలోచనలతో పక్కున నవ్వాను.

"అదేమిటే ఆ పిచ్చినవ్వు! ఒక నాటికి నీవు కూడా అలా కూర్చుందువు గాని" అంది అమ్మమ్మ బోసి నోటితో నవ్వుతూ.

నేను నవ్వుకుంటూ లోనికి పరిగెత్తాను. ఎవ్వరూ లేనిది చూసి వెళ్లాలని కిటికీలోంచి చూస్తూ కూర్చు న్నాను. అంతలోనే అత్తయ్య ప్రవేశించింది.

"ఏమిటే ఆ దొంగచూపులు! వెళ్లి చూసిరా!" అంటూ అమ్మమ్మతో మాట్లాడడానికి వెళ్లింది. నేను వెళ్లేసరికి జయ ఏదో నవల చదువుతూంది. నాకు నవ్వు ఆగింది కాదు. అది నన్ను చూచి తిరిగి పుస్తకం చదవ సాగింది.

"కంగ్రాచ్యులేషన్స్, జయా!" అన్నాను.

"ఏ న్నెవ్వరిక్కడికి ఆహ్వానించారు! ఎవరి స్థానంలో వారు ఉండడం మంచిది. ఏ ముఖం పెట్టుకొని వచ్చావే! ముందు బయటికి నడు."


నేను అలాగే చకితనై నిలుచుండి పోయాను.

"గౌరవంగా బ్రతకదలిచినవాళ్లు గౌరవంగానే బ్రతకాలి." ఇంకా ఏమేమో దాని నోటికి వచ్చినట్లు మాట్లాడింది.

"జయా!" అన్నాను గట్టిగా పొంగి పొరలి వస్తున్న దుఃఖంతో, గద్గదమైన కంఠంతో. ఆ పైన ఏం చెప్పాలో తోచింది కాదు.

"క్షమించు, జయా! తెలిసో తెలియకో పొరపాటు చేశాను" అంటూ గభాల్న వెనుదిరిగాను. "ఏమే, అప్పుడే వెడుతున్నావు?" అంటూ అత్తయ్య ఎదురు వచ్చింది. "స్కూలుకు టైమయిం దత్తయ్యా!" అంటూ నా గదికి వచ్చి వెక్కివెక్కి ఏడ్చాను.


అత్తయ్య ఇంట్లో ఏవేవో సంబరాలు చేయసాగారు. జయకు రోజుకో వేషం వేసి ఫొటోలు తీయడం,



**నెలకు రు. 400/– సంపాదించండి**
**డ్రాయింగ్ అండ్ పెయింటింగ్ గైడ్**
400 బొమ్మలతో ఒక పూర్తి గైడ్ ఫ్రీహాండ్ డ్రాయింగ్, స్టెన్సిల్, సైన్‌బోర్డు తయారు చేయటం, కలర్ స్కీముతో పెయింట్‌చేసే కళ, అక్షరాలు వ్రాయడం, ఇతర డ్రాయింగు పను లకు తోడ్పడుతుంది. ఈ పుస్తక సహాయంతో, మీరు ఉత్తమమైన డ్రాయింగ్ మాష్టరు పెయింటరు, డ్రాఫ్ట్స్‌మన్, డిజైనర్(ఆర్టిస్టు) కాగలరు. వెల రు. 6/—లు మాత్రమే. పోస్టేజి రు. 1—25లు. బొమ్మలతో కూడిన ట్రాన్సిస్టర్ రేడియో గైడ్. కొద్ది పెట్టు బడితో ట్రాన్సిస్టర్‌ను ఎలా మరమ్మత్తు చెయ్యటం, తయారుచెయ్యటం, రు. 4/—, 350 ఎంబ్రాయిడరీ డిజైన్ల పుస్తకం రు. 6లు, ఎలెక్ట్రిక్ ఇంజనీరింగ్ పుస్తకం రు. 6లు.
**ILFA BOOK DEPOT (JPR)**
**RAFATGANJ, ALIGARH (U.P.)**

**ఉచిత బహుమతి: 3 నెలలు మాత్రమే**

స్త్రీలకు సొగసు సమ కూర్చు కాశ్మీర్ ఆర్టు చీరెలు, నూతనమైన ఆకర్షణీయ మైన సరికొత్త డిజైన్లు, రంగులలో ఇప్పుడే వచ్చిఉన్నవి. పెద్ద సైజు. మావద్ద మాత్రమే దొరకును. డీలక్స్ చీరె ఒకటి రు. 11/—లు, 2 రు. 20/—లు, 3 రు. 28/—లు, 4 రు. 36/—లు. రెండుగాని అంతకు మించిగాని చీరెలకు ఆర్డరు పంపువారికి బ్లౌజు ముక్క ఉచితం. ఆర్డర్లు పోస్టు పార్సెల్ ద్వారా పంపబడును.
**ARVIND AGENCIES (WAV-22)**
**P.O. Box 1408, Delhi-6.**




# దాగిన కన్నీరు

ఇరుగు పొరుగు వారిని ఆహ్వానించడం, అతిథి మర్యాదలు చాలా జోరుగా సాగుతున్నాయి. మా కుటుంబం కూడా వారి ఆనందంలో వాటా పంచుకున్నారు. కాని, నేను మాత్రం ఎవ్వరికి సంబంధంలేని దానిలా ఉండిపోయాను.

"అయినా, ఈ చోద్యం విన్నావా, అబ్బాయ్! వాళ్ళు మనం ఒకరి కొకరుగా మెలగుతున్నామా! మన పెద్ద మ్మాయి ఆ గడపే తొక్కిందికాదు. జానికమ్మ ఎంత రొచ్చుకుందో తెలుసా?" అమ్మమ్మ నాన్నకు చెబుతూంది.

"విందులకు, వినోదాలకు తిరుగుతూంటే గాని చదువు పాడవుతుందమ్మా! పైగా, పరీక్షలు దగ్గిర పడుతున్నాయి" అంటున్నారు నాన్న. ఈ మాటలన్నీ నా గదిలో కూర్చుని విన్నాను.

కళ్ళ నిండా నీళ్ళు తిరుగుతూండగా అప్రయత్నంగా పుస్తకాన్ని తెరిచాను. కాని, అక్షరాలు గజిబిజిగా కనిపిం చాయి. బరువుగా కళ్ళు మూసుకున్నాను. మూతపడిన కళ్ళ నుండి జారిన కన్నీరు పుస్తకంపై పడింది.

కొన్ని రోజులు దొర్లాయి.

జయ తిరిగి స్కూలుకు రాసాగింది. ఒకే బెంచీమీద పక్కపక్కన కూర్చున్నా మాట్లాడేవారం కాము. నేను జయతో మాట్లాడడానికి ప్రయత్నించి చిన్న బోయాను. అది చాలా మొండి మనిషి. మరి జీవితంలో మాట్లాడకూడదని నేను కూడా దృఢంగా నిశ్చయించు కున్నాను.

మా ఇరువురి సంబంధాలు పెద్దవాళ్ళ వరకుపోయాయి. అందరు నన్నే తిట్టిపోశారు.

"ఈ వయస్సులో ఏం ద్వేషాలే మీకు?" అంది అమ్మమ్మ. అమ్మ కూడా అదే తీరులోనే మందలిం చింది. నాన్న మాత్రం ఇవేమి పట్టించుకోకుండా ఉండి పోయారు.

సంవత్సరాంతపు పరీక్షలు అయిపోయాయి. నేను పాసయ్యాను. జయ తప్పిపోయింది. దానితో మా రెండు కుటుంబాల మధ్య కొద్ది కలత రేగింది.

"బంధువుల కన్నా ఎక్కువగా అతికిపోయామే. ఏదో తక్కువైన మార్కులు వరిచేసి పాస్ చెయ్యలేక పోయారా?" అంటూంది అత్తయ్య.

ఆమె మాటలన్నీ నాన్నగారు విన్నారు. "ఇంటల్లి పాదీ దిద్దుకుంటూ తిరిగారు. వింటున్నావా ఆమె మాటలు?" అంటూ అమ్మ మీదికి లేచారు నాన్న.

"పోనీ, తక్కువైన మార్కులు వేయించలేక పోయారా? ఈ మధ్యన శ్రద్ధగా చదువుకోలేక పోయింది!" అమ్మ నాన్ని సముదాయిస్తూ మాట్లాడింది.

"ఉప్పు, పప్పు తక్కువైతే సర్దుకోవడానికి అదేం పప్పుకూర కాదే? పరిమందిలో వ్యవహారం!" అన్నారు కోపంగా.

అమ్మ నోరు మూసుకుని వెళ్లిపోయింది. రెండు ఇళ్ల మధ్య రాకపోకలు చాలావరకు తగ్గిపోయాయి.

స్కూలు తిరిగి తెరిచారు. నేను ఫిఫ్తు ఫారమ్‌లో ప్రవేశించాను. జయ తిరిగి ఫోర్తు ఫారమ్‌లోనే కూర్చుంది. ఒక రోజు నాన్నగారికి రాజమండ్రికి ఒదిలీ

అయింది. ఆ బదిలీకోసం ఎంతో కాలంగా ప్రయత్నం చేశారు. ఆ వేళ నాన్న ఎంతో సంతోషంగా ఇంటికి వచ్చారు. నన్ను మాత్రం ఏదో దిగులు చుట్టుకుంది.

బాగా మమతలను పెనవేసుకుపోయిన కుటుంబాలు పూర్తిగా విడిపోగలవని బాధపడ్డాను. ఏవేవో ఆలోచనలతో నా మనస్సు చెదిరిపోయింది. జయ ఎంత కఠినమైన మనిషి! దాని హృదయం పాషాణం! ఏదో ఒళ్లు తెలియని ఉద్రేకంతో తెలివితక్కువగా ఒక దెబ్బ కొట్టాననుకో! దాని కామాత్రం బుద్ధిలేదూ? అదే తన తోబుట్టువైతే దాన్ని ఇలా హింస పెడుతుందా? నాన్నగారి పిలుపు విని చెమర్చిన కళ్లను తుడుచుకొని ఆయన దగ్గిరికి వెళ్లాను.

"ప్రయాణం ఏర్పాట్లు పూర్తి అయినాయి. నీవు వెళ్లి స్నేహితులందరిని చూచి రావమ్మా!" అన్నారు.

"నాకు స్నేహితు లెవరు, నాన్నా!" మాటలు గొంతులోనే విరిచిపోయాయి. "అలాగే, నాన్నా!" అన్నాను పరధ్యానంగా.

ఆత్మీయులుగా ఉన్న మనుష్యులు కంటికి దూరమైపోతున్నప్పుడు ఎంతగానో బాధపడతారు కాని, జయలో మాత్రం ఆవగింజ ప్రమాణం కూడా మార్పు కనిపించలేదు. అత్తయ్య మామగార్లు మాత్రం మా ప్రయాణాన్ని గూర్చి విన్న తరవాత ఖిన్నులయ్యారు. అత్తయ్య కన్నీరు పెట్టింది.

ఆ రోజు సాయంత్రం సామానులు లారీకి వేస్తున్నారు. మా నాన్న పనుల తొందర్లో అటు ఇటు తిరుగుతున్నారు. అమ్మ హడావిడిగా సామానులు సర్దుతూంది. అత్తయ్య, మామగారు మా ఇంటిలోనే కూర్చుని అమ్మమ్మతో మాట్లాడుతున్నారు.

నేను తిన్నగా అత్తయ్య ఇంటికి వెళ్లాను. జయ కిటికీ దగ్గిర కూర్చుని ఏదో ఆలోచిస్తూ ఉంది. విడిపోతున్నామన్న వ్యథతో ఎంతో ప్రేమగా "జయా!" అన్నాను. నా మాటలు విని తిరిగి చూసింది. కాని, బదులు కూడా పలికింది కాదు. వికలమైపోయిన మనస్సుతో "వస్తా, జయా! ఆఖరిసారి అయినా నీ చిరునవ్వు చూసిపోదామని వచ్చాను. కాని, ఇలా జరుగుతుందని ఊహించలేకపోయాను. ఒక తల్లి బిడ్డల్లాగా కొంత కాలం కలిసి మెలిసి జీవించాం. సోదరీ భావంతో నీమీద చేయి చేసుకున్నాను. క్షమించు" అని పెల్లుబికి వస్తున్న దుఃఖాన్ని ఆపుకొంటూ వెళ్లిపోయాను.

అంతే. ఆ పైన ఎవరికి వారే అయిపోయాం. కాలగమనంతో కొన్ని సంవత్సరాలు సాగిపోయాయి.

• • •

నిండు పౌర్ణమి. రేరాజు మురిసిపోతున్నాడు. తారలు చంద్రుని చుట్టూ కొలువు తీరినట్లున్నాయి.

నేను వెల్లకిలా పడుకుని మౌనంగా శూన్యంలోకి చూస్తూ ఉండడం మా వారికి వింతగా తోచింది కాబోలు—"ఏమిటి వసూ! నక్షత్రాలను లెక్కపెడుతున్నావా" అంటూ దగ్గిరగా లాక్కున్నారు.

"ఏం లేదండీ!" అన్నాను ఆయన పట్టు నుండి విడిపడడానికి ప్రయత్నిస్తూ.

"ఏం లేకపోవడమేమిటి? కొంపతీసి ఖగోళ శాస్త్రంలో దిగావేమిటి?" అన్నారు నవ్వుతూ.

"అలా చూడండి. పాల వెలుగును ప్రసాదించే చంద్రునికి ఆ మేఘం అడ్డు తగులుతూ ఉంది" అన్నాను అప్పుడే మేఘ శకలంలో దూరిపోతున్న శశాంకుణ్ణి చూపుతూ.

"సాహిత్య లోకంలో విహరిస్తున్నా వన్న మాట! అయితే, ఇకనేం నవలల పోటీకి ఒకటి వ్రాసి పడేసెయ్యి. చచ్చినట్లు ప్రథమ బహుమతి వచ్చి తీరవలసిందే!" అంటూ మరీ దగ్గిరికి లాక్కోవడానికి ప్రయత్నించబోయారు.

"ఈ రోజు క్షమించండి. నామనస్సేమి బాగులేదు" అన్నాను దూరంగా జరిగి.

"మనస్సు బాగులేనంత చెడు ఏం జరిగిందేమిటి?" అన్నారు నా ముఖాన్ని వారి వైపు తిప్పుకుంటూ.

"పురుషులు ఎంత మోసగాళ్లండీ!" అన్నాను.

నా మాటలకు విస్తుపోయారు. "ఏమిటి, వసూ, డొంక తిరుగుళ్లు! చెప్పేదేదో సూటిగా చెప్పరాదూ?" అన్నారు కొద్ది కోపంతో.



"చూశారా, అప్పుడే ఎంత ఇద్దైపోయారో! అసలు విషయం విన్నారంటే మరీ రెచ్చిపోయేలా ఉన్నారు!" అన్నాను నన్నగా నవ్వి.

"చెప్పు, వసూ! నే నేమయినా తెస్తానని మాట ఇచ్చి మరిచిపోయానా?"

"అదేం కాదండీ! ఈ వేళ నా స్నేహితురాలు ఉత్తరం వ్రాసింది. ఆ అమ్మాయిని ఎవరో వివాహం చేసుకుంటానని నమ్మించి వంచన చేశాడట! ఇప్పుడు నెల తప్పిందట. ఎటూ వీలులేక అయిదవ తారీఖున ఇక్కడికి వస్తానని వ్రాసింది. పాపం, ఈ పరిస్థితిలో మనం సహాయం చెయ్యకపోతే ఏ నుయ్యో గొయ్యో చూసుకోక తప్పదు."

"వాట్! మోసం చేశాడా? ఎవ డా ఫూల్? ఈ రోజుల్లో ఇలాంటి రాస్కెల్స్ చాలామంది ఉన్నారు! పోనీ, వెంటనే రమ్మని టెలిగ్రాం ఇవ్వలేకపోయావా?" అన్నారు.

మావారి హృదయం ఎంత మన్నితమైనదో నాకప్పుడు అర్థమైంది. వారి నిర్మల హృదయానికి, నిష్కపటమైన మాటలకు ఎంతో మురిసిపోయాను.

"దాని కేదయినా మార్గం ఉందంటారా?"

"లేకేం? ఆ రాస్కెల్ ఎక్కడున్నా వెతికి పట్టి మూడు ముళ్లు వేపించడమే."

అంత బాధలో కూడా నాకు నవ్వు ఆగింది కాదు.

"నా మాట నవ్వుగా ఉందా, వసూ?"

"నవ్వుగాక మరేమిటండీ! మీ రూహించినంత తేలికగా జరిగేదైతే ఆ పనేదో వారే చేసుకోలేకపోయారా?"

"మరేం చెయ్యాలంటావ్?"

"ఏం లేదండీ! ఆ అమ్మాయి వస్తుందిగ." చెప్పడానికి సంశయించాను.

"ఊఁ వస్తే?"

"అది వ్రాసిన ఉత్తరాన్నిబట్టి ఆలోచిస్తే దాని జీవితం సుఖపడేలా లేదు. అందుకని కలిగిన మచ్చను కడిగివేసే ప్రయత్నం చెయ్యాలి" అన్నాను భయంతో చిన్నగా.

"వసూ!"

పట్టపగల్లాంటి వెన్నెల మనకు చీకటిగా మారిపోయింది. మా ఇరువురి మధ్య నిశ్శబ్దం కొన్ని క్షణాలు రాజ్య మేలింది.

"నా ఉద్దేశంగా చెప్పడం లేదండీ! పైగా, ఎటువంటి స్త్రీ అయినా అంతటి పాపానికి ఒడికట్టదు."

"డాక్టర్ ప్రాణదాత' గా, యమదూత కాదు, వసూ!" గంభీరమైన నిశ్శబ్దంలో సూది పడ్డ చప్పుడులా వినిపించాయి వారి మాటలు.

"క్షమించండి. మిమ్మల్ని, మీ వృత్తిని అవమానపరిచి మాట్లాడలేదు. ఒక అబల అన్యాయానికి గురి

లయ్యి సమాజానికి దూరంగా విసిరివేయబడుతుందన్న వ్యథతో అలా చెప్పవలసి వచ్చింది.''

''నీవు చెబుతున్నది యధార్థమే, వసూ! కాని, తెలిసి తెలిసి ఒక శిశువును హత్య చెయ్యడంలో కలిగే పాపం ఎలాంటిదో తెలిస్తే అలాంటి అభిప్రాయానికి వచ్చే దానివి కావు. దేనికైనా దూరం ఆలోచించి దిగాలి. ఆ అమ్మాయిని రానీ, ఆలోచిద్దాం'' అన్నారు ఎక్కడో చూస్తూ.

''మీ రెంత మంచివారండీ!'' అంటూ వారి హృదయంపై వాలిపోయాను.

• • • •

విజయవాడనుండి వచ్చే ఎక్స్‌ప్రెస్‌కు టైమై పోయింది. త్వరగా ఎదురుదేరితేకాని స్టేషన్‌కు వెళ్ల లేను. నేను ఒంటరిగా ప్రయాణం కావడానికి కంగారు పడ్డాను. మా వారు బొంబాయిలో డాక్టర్ల సమావేశం ఉందని వెళ్లక తప్పదని నాలుగవ తారీఖునే వెళ్లారు. తిరుగు ప్రయాణం ఓ పది రోజులైనా పడుతుంది. ఆ అమ్మాయి వస్తే ఏ లోపం లేకుండా జాగ్రత్తగా చూసుకోమని మరిమరీ హెచ్చరించి వెళ్లారు. వారి విశాల హృదయానికి ఎంతగానో సంతోషించాను. దైవం లాంటి భర్త లభించినందుకు భగవంతుని మనస్సులోనే ప్రణమిల్లాను.

అంతలోనే బయట కారు హారన్ వినిపించింది. ఎవరో చూడమని పనిమనిషితో చెప్పి గదిలోకి వెళ్లి ముస్తాబయి వచ్చేసరికి హాలులో ఎవరో ఒక స్త్రీ కూర్చుని వీథిలోకి చూస్తూ ఉంది. చాలా బలహీనంగా ఉంది. మా వారి కోసం వచ్చిన పేషెంటేమో అనుకుంటూ వెళ్లాను. ''డాక్టరుగారు లే...'' పూర్తి మాటలు రాలేకపోయాయి. ఒకరి నొకరు కొద్ది క్షణాలు విర్విణ్ణులమై చూస్తూ ఉండిపోయాం.

''జయా!''

''వసూ!''

ఎంతో కాలం గడిచిన తరవాత కలిసిన మా నేత్రాలు ఏవో మాట్లాడుకున్నాయి. మా శరీరాలు ఓ క్షణం గట్టిగా అతుక్కుపోయాయి.

మా ఇరువురిని చూసి పనిమనిషి చకితురాలై

# దాగిన కన్నీరు

నిలుచుండి పోయింది. జయ కన్నీటిని పై కొంగుతో తుడిచి స్నానానికి నీళ్లు తోడమని చెప్పి మేడపైకి తీసుకువెళ్లాను.

దాని దుఃఖం చూసి నేను కంట నీరు పెట్టకుండా ఉండలేకపోయాను. ''జరిగినదానికి కన్నీరు పెడితే మాత్రం హృదయంలో మంట చల్లారుతుందా? మా వారు కూడా చాలా బాధపడ్డారు. ఈ సమయంలోనే వారు అర్జెంటుగా బొంబాయి వెళ్లవలసి వచ్చింది.'' దాన్ని ఓదారుస్తూ అన్నాను.

జయకు ప్రస్తుతం మనశ్శాంతి కోసం కమ్మని కబుర్లయినా చెప్పాలి. లేదా నేత్రానందం కలిగించే ప్రదేశానికైనా తీసుకువెళ్లాలి. అంతలో పనిమనిషి కాఫీ ట్రే పట్టుకువచ్చింది. బలవంతంపై దానిచేత కాఫీ తాగించాను.

''అలా బీచికి వెళదాం రా, జయా!'' అంటూ పిలిచాను.

''క్షమించు, వసూ! నే నెక్కడికి రలేను'' అంది.

''నీతో కొన్ని విషయాలు మాట్లాడాలి. ప్లీజ్! నా మాట కాదనకు'' అంటూ చెయ్యిపట్టి పైకి లేపాను.

అయిష్టంతోనే స్నానంచేసి దుస్తులు మార్చుకుంది. అప్పటికి గంట అయిదున్నర దాటింది. నేను పనిమనిషికి ఏం వంటకం చెయ్యాలో చెప్పడానికి వంటగదికి వెళ్లివచ్చాను. నేను హాలులోకి వెళ్లడం, జయ నిలుచున్న పళంగా తల పట్టుకొని ఒరిగిపోవడం, నేను పరుగున వెళ్లి దాన్ని పట్టుకోవడం అన్నీ క్షణంలో జరిగిపోయాయి. భయంతో పనిమనిషిని కేకేశాను. ఇరువురం కలిసి సోఫాలో పరుండబెట్టాం. నాకు భయంతో గుండె దడదడ లాడిపోయింది. పనిమనిషి వెంకమ్మ జయ ముఖంపై నీళ్లు చల్లి, '''మరేం భయం లేదమ్మగారూ! అమ్మాయిగారు ఒట్టిమనిషిలా లేదమ్మా'' అంటూ నాకు ధైర్యం చెప్పింది.

దానికి స్పృహ కలిగేవరకు దాని పక్కనే కుర్చీ వేసుకుని కూర్చున్నాను. మరునాడు ఏడు గంటల ప్రాంతంలో తెలివి వచ్చింది.

''జయా! జయా! ఎలా ఉంది?'' అంటూ కూర్చోబెట్టాను.

''ఏం లేదు, వసూ! ఉన్నట్లుండి కళ్లు తిరిగాయి'' అంది నీరసంగా.

''చాలా హడిలిపోయాను, జయా! మా వారు కూడా లేరయిరి! ఏం చెయ్యాలో దిక్కు తోచింది కాదు'' అన్నాను. అంతలో పనిమనిషి పాలు తెచ్చింది. పాలు తాగమని బతిమిలాడినా తాగింది కాదు. అసలు అది ఈ లోకంలో ఉన్నట్లే కనపడలేదు. కళ్లు ఆర్పకుండా ఎక్కడో చూస్తూ ఉండిపోయింది. చిన్నగా మేడపైకి తీసుకువెళ్లాను. పక్కపరిచి పడుకోబెట్టాను. ఆమె అంతా యంత్రంలా చేసుకుపోతూంది. పనిమనిషి నన్ను భోజనంచేసి పడుకోమని చెప్పింది. కాని, దాన్ని అలా వదిలి నీరు ముట్టడానికి కూడా మనస్సు ఒప్పింది కాదు. కలత చెందిన హృదయంతో, అలలు రేగుతున్న మనస్సుతో ఎప్పుడో నిద్రపోయాను.

ప్రభాత భానుని లేత కిరణాలు లోకం మీదికి ప్రసరిస్తున్నాయి. ఉలిక్కిపడి నిద్ర లేచాను. జయ పక్కమీద లేదు. దానికి బదులు తలగడ కింద ఓ కాగితం కిందికి జారిపోవడానికి ప్రయత్నిస్తున్నట్లుంది. ఏదో భయంతో చివుక్కున లేచి కాగితాన్ని అందుకున్నాను.

''వసూ! నీతో ఒక్క మాటయినా చెప్పి వెళ్లనందుకు క్షమించు. నా జీవితం ఇంత దారుణంగా పరిణమిస్తుందని కలలో కూడా ఊహించలేకపోయాను. ఏ పంకంలో కాలు జారిందో తిరిగి అదే పంకంలో చేరి శుభ్రం చేసుకోవడానికి వచ్చిన దౌర్భాగ్యురాలిని. మనశ్శాంతి కోసం వెళ్లిపోతున్నాను. వెదికించే ప్రయత్నం చెయ్యకు. నాకోసం ఒక్క కన్నీటి బొట్టు కూడా రాల్చకు. నా ఈ చివరి కోరిక తీరుస్తావు కదూ?

ఇట్లు

ఎవరికి కాని

జయలక్ష్మి.''

శిలా ప్రతిమలా నిలుచుండిపోయాను. అప్పుడే వీచిన గాలికి చేతిలోని కాగితం దూరంగా వెళ్లిపోయింది. ఎంతసేపటికి తేరుకున్నానో తెలియదు. జయ వ్రాసిన విషయాన్నే పదే పదే మననం చేసుకున్నాను. ఏవేవో ఆలోచనలు తేనెటీగల్లాగా ముసురుకున్నాయి. ఏవో భయంకర దృశ్యాలు నా కళ్ల ముందు కదిలిపోయాయి. గబగబా మేడ దిగాను. జయ వ్రాసిన కవరు మా వారి బీరువాలో ఉంచాను. దానికోసం పుస్తకాలన్నీ గాలించాను. అది అక్కడ ఉంటేగా కనిపించడానికి? నా మనస్సులోని నిశ్చయం దృఢపడిపోయింది.

నే నెవరినైతే ప్రత్యక్ష దైవంగా ఎంచుకొని పూజించానో ఆ దైవమే నా జీవితాంతం మరిచిపోని గాథ, మాని పోని గాయం లాంటి వరాలు ప్రసాదించరు! మా వారే జయకు తీరని ద్రోహం చేశారన్న మాటల భీకర ధ్వనులు మేడంతా ప్రతిధ్వనించిపోయాయి!

అతితీవ్రమైన అఘాతానికి గురి అయిపోయింది నా హృదయం. కాని, ఎంత వేదనతో తపించిపోయినా నా కళ్లు నిర్దయగా, నిశ్చింతగా చలించకుండా ఉండిపోయాయి. జీవితాంతం ప్రవహించవలసిన కన్నీళ్లు కోశాలలో దాగిపోయాయేమో!

